# ప్రగతిశీల సాహిత్యం అవసరం



ప్రసంగిస్తున్న జీఎన్ దేవి, చిత్రంలో కల్పన కన్నాభిరాన్, ఓల్గా, వసంత కన్నాభిరాన్

నారాయణగూడ, న్యూస్‌టుడే: అన్ని భాషల్లో ప్రగతిశీల భావాలతో రచనలు రావాల్సిన అవసరం ఉందని సాంస్కృతిక కార్యకర్త, రచయిత జీఎన్ దేవి అన్నారు. ఓరియంట్ బ్లాక్‌స్వాన్ ఆధ్వర్యంలో శనివారం సైఫాబాద్‌లోని విద్యారణ్య పాఠశాల సభామందిరంలో 'విభా ప్రభాతములు', ఈ పుస్తకం ఆంగ్లానువాదం 'వాయిసెస్ ఆఫ్ రెసిస్టెన్స్'లపై చర్చాగోష్ఠి జరిగింది. న్యాయకోవిదురాలు, సోషలిస్టు కల్పన కన్నాభిరాన్ సమన్వయకర్తగా వ్యవహరించిన కార్యక్రమంలో జీఎన్ దేవి మాట్లాడుతూ దేశంలోని అభ్యుదయ ప్రగతిశీల భావాలున్న రచయితలను ఒకతాటిపై తీసుకురావాలనే ఉద్దేశంతో 'దక్షిణయాన్' కార్యక్రమం ఒక ఉద్యమంగా మొదలైందన్నారు. కవయిత్రి, నవలా రచయిత ఓల్గా 'విభా ప్రభాతములు'పై మాట్లాడుతూ ప్రశ్నించడం రామాయణ కాలం నుంచే ఉందన్నారు. ప్రతి యుగంలో, శతాబ్దంలో కవులు, రచయితలు ప్రశ్నిస్తూనే ఉన్నారని చెప్పారు. కవయిత్రి, అనువాదకురాలు వసంత కన్నాభిరాన్, అనువాదకురాలు, రచయిత ఆర్షియా సత్తార్ మాట్లాడారు. శ్రీనాథ్ సమన్వయకర్తగా వ్యవహరించారు.

## Progressive Literature is Essential

### Eenadu, Hyderabad, 16 December 2023

Cultural activist and author G N Devy said that there is a need for writings with progressive sentiments in all languages. A discussion on the English translation of the book *Vibhaa Prabhaatamulu* titled *Voices of Resistance*, was held at the Vidyaranya School, Saifabad on Saturday. The discussion was organised by Orient Blackswan Private Limited.

Speaking at the event coordinated by lawyer and socialist Kalpana Kannabiran, G N Devy said that progress in the country is based on a progressive spirit. He said, a progressive movement had been initiated with a programme of publishing called 'Dakshinaayan'. The intention was to bring together writers, thinkers and poets. The well-known poet and novelist Volga speaking on the Telugu edition, '*Vibhaa Prabhaatamulu*' said that questioning the dominant narrative has been around since the *Ramayana*. In every age and century, poets and writers have been known to question. Poet, author and translator Vasanth Kannabiran, and translator and writer Arshia Sattar also spoke at the event. Sreenath Sreedharan who anchored the event, introduced the speakers and delivered the vote of thanks.